నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
5 | మహబూబ్‌నగర్, బుధవారం 30 ఏప్రిల్ 2025 | MAHABUBNAGAR NARAYANPET

తరుగు తీయొద్దు

- క్వింటాకు 10 కిలోలు తీస్తే ఎట్లా..?
- ధాన్యం తగులబెట్టి రైతుల నిరసన

కల్వకుర్తిలోని ప్రధాన రోడ్డుపై ధాన్యాన్ని తగలబెడుతున్న రైతులు

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 29 : ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని తరుగు పేరిట మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నారు. ఒక క్వింటా ధాన్యానికి దాదా పూ ఎని మిది నుంచి పది కిలోల వరకు తరుగు తీయడంతో రైతుల్లో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. దీంతో మంగళవారం రైతులు పాలమూరు చౌరస్తా వరకు ర్యాలీగా నిర్వ హించి మిల్లర్ల దోపి డీ నిరసిస్తూ వరి ధాన్యానికి నిప్పంటించి మరి కొంత వరి ధాన్యాన్ని రోడ్డు పైన పార బోసి నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లర్లు రైతులు మిల్లుకు తీసుకువచ్చిన ధాన్యానికి తేమ, తాళ్లు, నట్టలు, ఇలా పలు విధాలుగా వంకలు పెడుతూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. రైతులను మిల్లర్లు మోసం చేస్తున్నా ప్రభుత్వం పట్టిం చకోవడం లేదని వారు ఆరోపించారు. రైతులకు గన్నీ బ్యాగులు ఇవ్వకుండా కనీసం ధాన్యం రవాణా ఖర్చులు ఇవ్వకుండా, మిల్లుల వద్ద తాగడానికి నీటి వసతి కల్పిం చకుండా ఇబ్బందుల పాలు చేస్తున్నారని దుయ్య బట్టారు. కల్వకుర్తి డివిజన్ పరి ధిలో 8 పారాబా యిల్డ్ రైస్ మిల్లులుండగా కేవలం 2 మిల్లులకు మాత్రమే వరి కొను గోలు అనుమతి ఇవ్వడం ఏంటని మిగతా వాటిలో అమ్ముకునే అవకాశం ఇస్తే తమకు నచ్చిన చోట అమ్ముకుం టాకున్నారు. ఒక క్వింటాకు పది కిలోల వరకు తరుగు తీయడం తమకు చాలా నష్టం జరుగతుందని ఇది ఎంతవరకు సమం జమని ప్రశ్నిం చారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు గేటు బయట ఫ్లెక్సీలకు పరిమితం చేస్తున్నారని లోపలికి వెళ్లిన ధాన్యానికి మాత్రం తమకు ఇష్ట మున్న ట్లుగా కొంటున్నారని ఇదేంటని ప్రశ్నిస్తే నీకు నచ్చితే అమ్ము లేక పోతే వెళ్లి పోమ్మని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతు పొలాల వద్దకు వాహనాలను పంపించి అక్కడే కొను గోలు చేసి రైతులకు మేలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు రేవంత్ సర్కారు కేవలం ప్రచారాలు ఆర్భాటాలకు మాత్రమే అన్నట్లుగా ఉందని రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుం టున్నా ఆచర ణలో అంతా శూన్యం అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన ఎవుసం బాగుపడిన చరిత్ర లేదన్నారు. రైతులు తెచ్చిన వరి ధాన్యంలో నట్టలు, నూకలు ఉంటే మరి ప్రభుత్వం రేషన్ దుకా ణాల ద్వారా అందిస్తున్న బియ్యంలో నూకలు లేవా అంటూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మిల్లర్ల దోపి డీని అరిట్టాలని అధికారులు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల నిరసన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని రైతులతో మాట్లాడి వారిని శాంతింప జేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వరకు రైతులు ర్యాలీగా వెళ్లి అధికారికి వినతిపత్రాన్ని అందిం చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, రైతు సంఘాల నాయకులు ఉన్నారు.

గుమ్మడం క్రాస్ రోడ్డు వద్ద రైతుల నిరసన స్తంభించిన ట్రాఫిక్

ధాన్యాన్ని తరలించాలంటూ ఆందోళన

పెబ్బేరు, ఏప్రిల్ 29 : పెబ్బేరు మండలం గుమ్మడం క్రాస్‌రోడ్డు వద్ద కొల్లా పూల్ ప్రధాన రహదారిపై మంగ ళవారం రైతులు రాస్తారోకో చేపట్టారు. గుమ్మడం గ్రామంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పెద్ద ఎత్తున ధాన్యం రాశులు పేరుక పోయాయని వెంటనే కొనుగోళ్లు ప్రారంభిం చాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. పర్మిట్లు, సంచులు, హమా లీలు అన్నీ సిద్ధంగా ఉన్నప్పటికీ ధాన్యం రవాణా చేసేందుకు లారీలు లేక పోవడంతో కొనుగోళ్లు నిలిచి పోయాయని రైతులు వాపోతున్నారు. అధికారులకు ఎంత మొర పెట్టుకున్నా స్పందన లేక పోవడంతో విసుగు చెందిన రైతు రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్లు, బైకులు పెట్టి రాస్తా రోకో నిర్వ హించారు. రోడ్డుపై పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో అధికారులు స్పందించి వెంటనే లారీలు పంపి స్తాకుని హామీ ఇవ్వడంతో రైతులు ఆందో ళన విర మించారు.

మహేశ్వరి (ఫైల్)

- బొలేరో ఢీకొని ఇద్దరు నర్సింగ్ విద్యార్థినుల మృతి
- గాయపడిన మరో ఐదుగురు
- గద్వాల జిల్లా కేంద్రంలో ఘటన

మనీషాశ్రీ (ఫైల్)

దూసుకొచ్చిన మృత్యువు

గద్వాల అర్బన్, ఏప్రిల్ 29 : నర్సింగ్ పూర్తి చేసి వైద్య సేవలు అందిం చాలన్న తన కల తీరకుండానే ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో నర్సింగ్ కళా శాల విద్యార్థినులు హాస్టల్ వెళ్లేం దుకు సిద్ధమై ఓ ట్రాక్టర్ షోరూం వద్ద నిలుచున్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి నుంచి గద్వాలకు వస్తున్న ఓ బొలెరో వేగంగా దూసుకువచ్చి షోరూం దగ్గర నిల్చున్న విద్యార్థుల తోపాటు విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నర్సింగ్ కళా శాలలో మూడో సంవత్సరం చదువుతున్న మక్తల్‌కు చెందిన మహేశ్వరి(20), వనపర్తికి చెందిన మనీషా శ్రీ(21) అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే భువనగిరికి చెందిన ప్రణతి, సంగారెడ్డికి చెందిన చరణ్ భూపాల్, గద్వాలకు చెందిన నితిన్ గోపాల్, మంగళ్, వెంక టేష్‌కు గాయాలు కావడంతో స్థానికులు వారిని వెంటనే జిల్లా దవా ఖానకు తర లి చారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ సంతోష్, ఎస్పీ తోట శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి ప్రభుత్వ దవా ఖానకు చేరుకొని విద్యార్థినుల మృతిపై విచారం వ్యక్తం చేశారు. అనంతరం గాయపడ్డ వారిని పరామర్శించారు. విద్యార్థినుల మృతికి కార ణమైన వారిని తక్షణమే పట్టుకొని శిక్షిం చాలని కళాశాల విద్యార్థులు దవా ఖాన వద్ద ధర్నా చేప ట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోళన విర మించాలని లాఠీచార్జి చేశారు. అనంతరం వారిని శాంతింప జేశారు. విద్యార్థినుల మృతికి కారకు లైన వారిపై చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.

పేద దంపతుల ఆశలపై నీళ్లు

కూతురి మృతితో కలగానే నర్సింగ్ ఆశలు

మాగనూరు, ఏప్రిల్ 29 : మాగనూరు మండలం గురురావు లింగంపల్లి గ్రామానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని మహేశ్వరి ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గురురావు లింగంప ల్లికి చెందిన మారెప్ప, మణెమ్మ దంపతులు యాచక వృత్తితో జీవనం సాగిస్తున్నారు. తమ పెద్దల తరం నుంచి యాచకవృత్తిని నమ్ముకున్న కుటుంబం తమ పిల్లలు గొప్ప చదువులు చదివి ప్రయోజకులు కావాలని, పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. తండ్రి మారెప్ప గత కొంతకాలంగా పక్షవాతంతో మంచాన పడడంతో ఐదుగురు కూతు ళ్లు, కొడుకును తల్లే పెంచి పోషిస్తున్నది. ఐదుగురిలో చివరి అమ్మాయి మహేశ్వరి గద్వాల జిల్లాలో నర్సింగ్ ఫైనల్ ఇయర్ చదువుతూ అక్కడే హాస్టల్‌లో ఉంటున్నది. బస్సు కోసం ఎదురు చూస్తుండగా బొలేరే ఢీకొట్టడంతో ఆ పేద దంపతుల ఆశలు కలగానే మిగిలాయి.

నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

చినిగిన గన్నీ బ్యాగులతో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

గన్నీ.. చినిగి..

- బ్యాగుల కోసం రైతుల గోస
- మంచివి ఇవ్వాలని డిమాండ్

గద్వాల అర్బన్, ఏప్రిల్ 29 : కూటి కోసం కోటి తిప్పలు.. అంటే ప్రస్తుత జిల్లాలోని రైతుల పరిస్థితి అం త దయ నీయంగా మారింది. ఓ వైపు వానలు.. మరో వైపు సెంటర్‌లో ఉన్న ధాన్యం తర లి చడంలో ఆల స్యం.. అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే.. పాడ వుతుందని రైతులు ఆందో ళకు గుర వుతున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో వడ్ల కొనుగోలు ప్రారంభించడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని గత కొన్ని రోజులుగా రైతులు నుంచి ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అలానే రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాని కొనుగోలు సెంటర్‌కు తీసుకువస్తే వాటిని పరిక్షించి తరలించాల్సిన సెంటర్ నిర్వా హకులు, అధికారులు తరలించే వ్యవహారంలో ఆలస్యం చేయడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ పక్కన పెడితే సెంటర్‌కు వచ్చే గన్నీ బ్యాగులు మాత్రం మరీ ఘో రంగా ఉన్నాయంటూ రైతులతో పాటు సెంటర్ నిర్వహకులు ఆరోపిస్తున్నారు. మరి ఎంతలా అంటే.. ప్రభు త్వ గోదాం నుంచి వచ్చే 500 సంచుల కట్టలో దాదా పు 200 నుంచి 300 సంచుల దాకా చినిగినవే వస్తున్నట్లు సెంటర్ నిర్వా హకులు వెల్లడిస్తున్నారు. మంచి బ్యాగులకు ధాన్యం నింపితే.. రోజుకు ఒక్క లారీ కూ డా పోవడం లేదని ఆరోప ణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవ హారంలో మంగ ళూరం ధరూర్ మండల కేంద్రంలో వడ్లు నింపే క్రమంలో సంచులు చిని గివే ఉండడంపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మంచి సంచులు ఇ వ్వాలని.. ఇలాంటి సంచులు ఇ స్తే.. వడ్లు ఎన్ని రోజులకు తర లి చాలని అనుకుంటున్నారని రైతులు ప్రశ్నిం చారు. ఈ విషయంపై జిల్లా డీఎం విమలను వివరణ కోరగా.. బ్యాగులు అన్నీ కొత్తగానే ఉన్నాయని, ఎక్కడ అవసరం ఉన్నాయో అక్కడికి పంపిస్తున్నామన్నారు. చిని గిన బ్యాగులు ఉంటే తెప్పించుకొని వాటి స్థానంలో కొత్తవి పంపిస్తున్నాం. గన్నీ బ్యాగుల కొరత ఉంటే తనను సంప్రదించాలని సూచిం చారు.

- రోడ్డుపై ధాన్యం పోసి.. వరి కంకులు వేసి నిరసన
- ఎర్రటిఎండలో గంటన్నర బైఠాయింపు
- తూకం చేసిన ధాన్యం తరలించాలని డిమాండ్
- గోపాల్‌పేట మండలం బుద్ధారం వద్ద ధర్నా
- అడిషనల్ కలెక్టర్ హామీతో శాంతించిన కర్షకులు

రైతుల నిరసనతో నిలిచిన వాహనాలు

బుద్ధారంలో ధాన్యం రోడ్డుపై పోసి నిరసన తెలుపుతున్న రైతులు

మండిన రైతు గుండె

గోపాల్‌పేట, ఏప్రిల్ 29 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు కష్టాలు వచ్చాయని, కేసీఆర్ సర్కార్ రైతులను కంటికి రెప్పలా కాపా డుకుందని, కాంగ్రెస్ మాయమాటలు నమ్మి కష్టాలను కొని తెచ్చు కున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బుద్ధారంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం లారీలు రాక వారాల తర బడి నిలిచిపోవడంతో మంగళవారం రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను చులకనగా చూస్తుందని, రైతులపై ప్రభుత్వ మెండి వైఖరి మానుకొని, ధాన్యం కొనగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బదులు కలుగకుండా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాక తూకం వేసిన ధాన్యం బస్తాలు భారీగా నిలిచి పోయాయని, అకాల వర్షాలకు ధాన్యాన్ని కాపా డుకునేందుకు నానా తంటాలు పడుతున్నామని, తూకం వేసిన బస్తాలు నిల్వ ఉండడంతో మరో రైతు ధాన్యం ఆరబెట్టుకునేందుకు వీలు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం మిల్లర్ల వద్దకు చేరాక తరుగు పేరుతో రైతులు మో సపోతున్నారన్నారు. తూకం అయిన ధాన్యం తీసు కెళ్లకపోవడంతో ఎండనకా, వాననకా, రేయిం బవళ్లు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు గాస్తున్నామన్నారు. కేసీఆర్ సర్కార్ ఉన్నప్పుడు ఇలా జరగ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పరిస్థితి దయ నీయంగా తయారైయిందన్నారు. గంటకు పైగా రైతులు రోడ్డుపై ధర్నా చేయగా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోయాయి. రైతుల ధర్నా విషయం తెలుసుకున్న ఎస్సై నరేశ్‌కుమార్, తాసీల్దార్ తిల క్‌కుమార్ రెడ్డిఅక్కడికి చేరుకొని అదనపు కలెక్టర్ వెంక ట్రేశ్వర్లుతో రైతులను ఫోన్‌లో మాట్లాడిం చారు. అదనపు కలెక్టర్ ధాన్యం తరలించేందుకు లారీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతిం చారు. కార్య క్రమంలో డీసీఎంస్ వైస్ చైర్మన్ పాత్లావత్ హర్యానాయక్, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు గోపాల్‌రావు, రాజు, రవి, శేఖర్, లక్ష్మయ్య, కృష్ణయ్య, మైబూస్, ఓంకార్, విష్ణు, శ్రావణ్, లచ్చగౌడ్, రాంబా బూరావు, లాలునాయక్, హనుమంతు, లక్ష్మయ్య, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



తాసీల్దార్‌తో తమ గోడు వెల్లబోసుకుంటున్న రైతులు

వానలు వస్తే బతుకు బజారే..

పంట కోసి పది హేను రోజులు అవుతున్నది. ధాన్యం కొను గోలు కేంద్రానికి తీసుకొచ్చినం. లారీలు రాక తూకం వేసిన ధాన్యం తీసుక పోక తేం. వానలు వస్తే మా బతుకు బజారే. మా బాధలు పటించుకునే వారు లేరు. లారీలు ఇప్పుడు, అప్పుడు వస్తాయని చెప్పుతుంర్రూ.. కానీ రావడంలేదు. లారీల కోసం ఎదురు చూసుకుంటా, ధాన్యం మీద కవర్లు కప్పి పడిగాపులు కాస్తున్నాం.

- మూడావత్ నానునాయక్, రైతు, లక్ష్మీతండా, వనపర్తి జిల్లా

రైతులకు కష్టాలు తప్పడం లేదు..

చేను కోసి ఇరవై రోజులు అవుతున్నది. కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం ఆరబోసుకునేం దుకు స్థలం లేదు. కొను గోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం లారీలు రాక నిలిచిపో యింది. నాటిన కాడి నుంచి కష్టపడితే నోటి కాడికి వచ్చినా భద్రం లేదు. రైతుల కష్టాలు పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. పండించిన పంట అమ్ముకునేందుకు పోతే అక్కడ కూడా కష్టాలు తప్పడం లేదు. కేసీఆర్ సర్కార్ ఉన్నప్పుడు ఇట్ల లేకుండే.

- గోపాల్‌రావు, రైతు, బుద్ధారం

గన్నీబ్యాగుల్లేక నిండా మునుగుతున్నాం

- అయినా పట్టించుకోని అధికారులు
- జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో

మక్తల్, ఏప్రిల్ 29 : ఆరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకు నే దకు కూడా రైతులు అష్టకష్టాలు పడాల్సి వస్తున్నది. పేరుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గన్నీ బ్యాగులు ఇవ్వక పోవడంతో రైతులు నిత్యం అనేక ఇబ్బందులకు గుర వుతున్నారు. మంగళవారం మక్తల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి రైతులు గన్నీ బ్యాగుల కోసం వెళ్లారు. తీరా అధికారులు గన్నీ బ్యాగులు లేవని చెప్పడంతో ఆగ్ర హించి మక్తల్ జాతీయ రహదారిపై రాస్తా రోకో చేపట్టారు. మక్తల్ మండలంలో 10 కొను గోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయగా, గన్నీ బ్యాగులు ఇవ్వకపోతే ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నిం చారు. అకాల వర్షానికి నిత్యం కల్లాల వద్దే కాపలా కాస్తున్నామని, తడిసిన ధాన్యంతో తీవ్రంగా నష్ట పోతున్నామని వాపోయారు. అధికారులకు ఎన్నిసార్లు తమ గోడు వెళ్లబోసుకున్నా పట్టించుకునే నాథుడే కరువ య్యారని ఆరోపించారు. సర్కారు, అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే గన్నీ బ్యా గులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాస్తా రోకో వద్దకు మక్తల్ సీఐ రాంలాల్, ఎస్సై భాగ్యల క్ష్మిరెడ్డి వచ్చి రైతులతో మాట్లా డారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పడంతో రైతులు ఆందో ళన విర మించారు.

మక్తల్ జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు

ధాన్యం వర్షార్పణం

- హన్వాడ మండలంలో అకాల వాన
- ఆందోళన వ్యక్తం చేసిన రైతులు

ధాన్యం కిందికి నీళ్లు పోకుండా మట్టిపోస్తున్న రైతు

వర్షానికి పూర్తిగా తడిసిన ధాన్యం

హన్వాడ, ఏప్రిల్ 29 : మండలంలో మంగళవారం సాయంత్రం పలు గ్రామాల్లో కురి సిన ఆకాల వర్షానికి కొనుగొలు కేంద్రంలో ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. హన్వాడలో రైతు సేవా సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రానికి తూకానికి తీసుకొచ్చిన ధాన్యం అకాల వర్షానికి తడి సిపో యింది. వర్షపునీరంతా ఆర బోసిన ధాన్యంలో నిలిచి పోవడంతో రైతులు వాటిని ఎత్తి పోసే దకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆరుగాలం పడించిన పంటను అమ్ముకునే సమయంలో వచ్చిన అకాల వర్షంతో తీవ్రనష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. ముని మోక్షు, నాయినోనిపల్లి, కోనగట్టుపల్లి, ఇబ్రహీంబాద్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద కూడా ధాన్యం తడిసి ముద్దయ్యింది.

మత్స్యకారులపై పెట్రోల్‌తో దాడి

వనపర్తి, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : కొత్త కోట మండలం రామకృష్ణాపురంలో ఓ కుంటలో చేపలు పట్టుకొని వస్తుండగా మత్స్యకారులపై అదే గ్రామానికి చెందిన ఓ కుటుంబం మంగళవారం పెట్రోల్ పోసి నిప్పుపెడతామంటూ గొడవకు దిగిన ఘటన చోటుచేసుకున్నది. మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన లక్ష్మమ్మకుంటలో గత ఐదా రే డ్లుగా గ్రామ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో చేపలు వదలడం.. వాటిని మళ్లీ పట్టుకుని విక్రయించడం జరుగుతూ వస్తున్నది. రామకృష్ణాపురం మత్స్యకార సంఘంలో 30 మంది సభ్యులున్నారు. వీరంతా ముతిరాసి కుటుం బాలకు చెందిన వారే. అయితే,రెండు బొలేరో వాహనాల్లో వలలు, బుట్టలు వేసుకుని మత్స్యకారులంతా లక్ష్మమ్మకుంటలో ఉదయం చేపల వేటకు వెళ్లారు. వేట అనంతరం మధ్యాహ్నం మత్స్యకారులు చేపల తోపాటు వాహనాలతో బయలు దేరిన సమయంలో అదే గ్రామానికి చెందిన భార్యా భర్తలు, వారి కొడుకు ముగ్గురు పెట్రోల్ బాటిల్‌తో వచ్చి మత్స్యకారులపై పోసి తగులబెడ తానంటూ గొడవకు దిగారు. మత్స్యకారులు బయపడి అక్కడి నుంచి పరు గు తీయగా ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వెంటనే ఈ ఘటనపై కొత్తకోట పోలీసులకు మత్స్యకారులు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే.. గతంలో ఈ కుంటలో ఆయకట్టు రైతులే చేపలు పట్టుకునే వారని, క్రమంగా ఐదేండ్ల నుంచి మత్స్యకారులు సంఘంగా ఏర్పడి ప్రభుత్వ విధానాల ప్రకారం జిల్లా మత్స్యశాఖ పరి ధిలో చేపలు విడుదల చేయడం.. పట్టు కోవడం జరు గుతు వస్తుందని, ఒక్క కుటుంబం మాత్రమే మత్స్యకారుల చర్యను ఆటంకపరుస్తున్నదని గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. కుంటలో దాదాపు 10 ఎకరాల భూమి ముంపునకు గురి అవుతుండగా, ఇందులో 7 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, మిగితా మూడు ఎకరాలు బ్రాహ్మణుల పేరుతో ఉండేదని మత్స్యకారులు చెబుతున్నారు. బ్రాహ్మణుల పేరుతో ఉన్న భూమి ఆధారంగా ఓ కుటుంబం తమపై దాడికి పూనుకుంటుందని మత్స్యకారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే.. ముందుగానే మత్స్యకారులు ఈ నెల 23న ఎస్పీకి తమకు చేపలు పట్టే సమయంలో భద్రత కల్పించాలని విన తిపత్రం ఇచ్చారు. అలాగే చేపలు పట్టేందుకు వెళ్లినప్పుడు కూడా కొత్తకోట పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు మత్స్యకారులు చెబుతున్నారు. అయితే చేపలు పట్ట డానికి ఆటంక పరుస్తున్న వారికి అధికార పార్టీ అండ ఉన్నట్లుగా చెబుతుండగా, తమ అన్యాయం చేస్తున్నారని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

టోల్‌గేట్ పేరు మార్చాలని..

టోల్‌గేట్‌కు టేకులపల్లి పేరు పెట్టాలని నిరసన తెలియజేస్తున్న గ్రామస్తులు, రైతులు

- మక్తల్‌లో హైవే-167పై టేకులపల్లి వాసుల ధర్నా

మక్తల్, ఏప్రిల్ 29 : టోల్‌గేట్ పేరు మార్చాలని రైతులు డిమాండ్ చేశారు. కాచ్‌వార్ పేరును తొలగించి టేకులపల్లి పేరు పెట్టాలని రైతులు, గ్రామస్తులు కోరారు. మంగళవారం ఉదయం నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని జాతీయ రహదారి-167పై రాస్తా రోకో చేప ట్టారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ టేకులపల్లి శివారులో హైవేపై నిర్మించిన టోల్ గేట్‌కు టేకులపల్లి పేరు కాకుండా.. సంబంధం లేని కాచ్‌వార్ పేరును పెట్టడం సరికాదన్నారు. గ్రామానికి సమీపంలో ఉండడంతో టేకులప ల్లిగా నామకరణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్నాతో రహదారిపై వాహనాలు భారీ సంఖ్యలో నిలిచి పోవడంతో విషయం తెలుసుకొన్న మక్తల్ పోలీసులు అక్కడకు చేరుకొని వారికి నచ్చజెప్పారు. దీంతో గ్రామస్తులు శాంతిం చారు. టోల్ గేట్‌కు కాచ్‌వార్ పేరును తొల గిచి వెంటనే టేకులపల్లి పేరు పెట్టాలని మక్తల్ తాసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు.

విశ్రాంత ఉద్యోగులకు అందలం.. పదోన్నతులకు మంగళం..!

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, ఏప్రిల్ 29: తమకు పదోన్నతులు లభిస్తాయని ఎదురు చూస్తున్న ఉద్యోగులకు మొండిచేయి చూపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరో సారి విశ్రాంత ఉద్యోగులను అందలం ఎక్కించిందంటూ పలు వురు ఆశావా హులు వాపోయారు. నీటి పారుదల, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ (ఐ అండ్ క్యాడ్) డిపార్టుమెంట్‌లో ఇద్దరు విశ్రాంత ఉద్యోగులను తిరిగి కొన సాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగ ళూరం జీవో ఆర్టీ నెం.79 విడుదల చేసింది. సూపరింటెండెంట్ ఇంజినీర్ (విశ్రాంత)జి.విజయ భాస్కర్‌రెడ్డిని తిరిగి రీఅపా యింటెడ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సూపరిం టెం డెంట్ ఇంజినీర్ ఐసీ-1, నాగర్‌కర్నూల్ జిల్లాలో సంవత్సర కాలం కొనసాగిస్తున్నట్లు పేర్కొం టూనే ఎఫ్ఏసీ (ఫుల్ అడిషనల్ ఛార్జ్)గా చీఫ్ ఇంజినీర్ (సీఈ) నాగర్‌కర్నూల్‌కు అదనపు బాధ్యతలు కేటాయిస్తూ అన్‌టిల్ ఫర్ దర్ ఆర్డర్స్‌గా అందులో పొందుపర్చింది. ఈ నేపథ్యంలో ఆ శాఖలో పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న ఉద్యో గులు నిరాశకు లోనవుతున్నారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి విశ్రాంత ఉద్యో గులను రెగ్యులర్ పోస్టుల్లో కొనసా గించేది లేదని స్పష్టం చేసినట్లు టీజీవో నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రికి తెలియకుండానే జీవోలు వస్తున్నాయా..? అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై టీజీవో జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ రిటైర్మెంట్ పొందిన వారికి కాకుండా ప్రస్తుతం పనిచేస్తున్న వారికి పదోన్నతులు కల్పించడం వల్ల ఆయా పోస్టులకు పూర్తి స్థాయిలో న్యాయం జరు గతుందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి ఆశావా హులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు.

ఎస్ఎల్‌బీసీలో సహాయక చర్యలు బంద్

- పనుల్లేక ఖాళీగా 80 మంది సిబ్బంది
- ఆదేశాల కోసం ఎదురుచూపులు

అచ్చంపేట, ఏప్రిల్ 29 : నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయ చర్యలు నిలిచిపో యాయి చేపట్టేందుకు ఎలాంటి పనులు లేక పోవడంతో రెస్క్యూ టీంలు, అధికారులు వెళ్లి పోగా.. మిగిలిపో యిన ఆయా విభాగాల సిబ్బంది ఖాళీగా ఉంటున్నారు. టన్నెల్‌లో ప్రమాదం జరిగి మంగళవారంతో 67 రోజులైంది. ప్రస్తుతం టన్నెల్‌లో హైడ్రా, రైల్వే, ఎస్డీఆర్ఎఫ్, మొబైల్ టాయ్‌లెట్ సిబ్బంది మొత్తం 80 మంది వరకు ఉన్నారు. వారందరికీ భోజనాలు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఆయా విభాగాల సిబ్బంది వెళ్లి పోగా మిగిలిన సిబ్బంది కూడా వెళ్లి పోయేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు. సొరంగంలో చేసేందుకు పనుల్లేక సిబ్బందిని ఖాళీగా ఉంచడంపై సిబ్బంది పెదవి విరుస్తున్నారు. ఇక్కడికి వచ్చిన అన్ని విభాగాల సిబ్బంది వెళ్లి పోయాక మమ్మల్ని ఎందుకు ఉంచారని ప్రశ్నిస్తున్నారు. దాదాపు రెండు నెలలకుపైగా కుటుం బాలకు దూరంగా ఉండి సహాయ చర్యల్లో పాల్గొన్నామని, ప్రస్తుతం చేసేందుకు పనులు లేనం దున వెంటనే తమను పంపించాలని పలు వురు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కేవలం డీవాటరింగ్ ప్రక్రియ మాత్రమే కొన సాగతోంది.